॥ సుందరకాండ పఠనం – శ్రీ రామాష్టకమ్ – 03.12.2020 ॥

01. పల్లవి : రామ దశరథ రామ నిజ సత్య- ।
కామ నమో నమో కాకుత్స్థ రామ ॥ ॥ రామ ॥

02. చరణం : కరుణానిధి రామ కౌసల్యానందన రామ ।
పరమ పురుష సీతాపతి రామ ।
శరధి బంధన రామ సవన రక్షక రామ ।
గురుతర రవివంశ కోదండ రామ ॥ ॥ రామ ॥

03. చరణం : దనుజహరణ రామ దశరథసుత రామ ।
వినుతామర స్తోత్ర విజయ రామ ।
మనుజావతారా రామ మహనీయ గుణ రామ ।
అనిలజ ప్రియ రామ అయోధ్య రామ ॥ ॥ రామ ॥

04. చరణం : సులలిత యశరామ సుగ్రీవ వరద రామ ।
కలుష రావణ భయంకర రామ ।
విలసిత రఘురామ వేదగోచర రామ ।
కలిత ప్రతాప శ్రీ వేంకటగిరి రామ ॥ ॥ రామ ॥

- - -